నేటి దినపత్రిక
# సూర్య
బుధవారం
10 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

# పల్నాడు చరిత్ర గతిని మారుస్తాం

**అభివృద్ధే ఆలంబనగా ప్రయాణం**

- రూ.3471 కోట్ల నియోజకవర్గం అభివృద్ధి
- రూ.1964 కోట్లతో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు
- రూ.1500 కోట్లతో నవరత్నాలు
- పదవులు పంపకంలో సామాజిక న్యాయం
- విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలకు పెద్దపీట
- ఎమ్మెల్యేల కాసు మహేష్ రెడ్డి వెల్లడి







**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా,దాచేపల్లి**

తొమ్మిది శతాబ్దాల చారిత్రక నేపథ్యం ఉన్న పల్నాడులో అభివృద్ధి చూచికలు కానరాని పల్నాడు చరిత్రగతిని మారుస్తున్నామని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఫెన్షన్ల పంపిణీ కార్యక్రమములో భగాంగా దాచేపల్లి పట్టణంలో మంగళవారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఆసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజవకర్గంలో జరుగతోన్న అభివృద్ధిని వెళ్ళడించారు.రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి జరుగతోన్న నియోజకవర్గాలలో గురజాల నియోజకవర్గం గుర్తింపు పొందిదన్నారు.ఇలాంటి గుర్తింపు రావడంలో అనేక విధాలుగా సహకరించిన ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గంను సుమారు రూ.3471 కోట్లతో అభివృద్ధి చేయగలిగామన్నారు. రూ.1500 కోట్లతో నవరత్నాలు, రూ.1964 కోట్లతో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేయగలిగామన్నారు. 2014 నుంచి 2019 వరకు ఉన్న తెలుగుదేశం హయాంలో ఎంత అభివృద్ధి జరిగింది. వైసిపి పాలనలో ఎంత అభివృద్ధి జరిగందన్న విషయాన్ని బ్రోచర్ రూపంలో చూపించారు. నియోజకవర్గంలో రూ.409 కోట్లతో 22 వేల ఇళ్ళ పటివట్టాలు,63 జగనన్న కాలనీలు నిర్మించామన్నారు.రూ.394 కోట్లతో దాచేపల్లి,గురజాల, మాచర్ల హైవే నిర్మాణం,రూ.113 కోట్లతో సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,సిమెంట్ రోట్ల నికమాణం చేయడం జరిగిందన్నారు. నాడు-నేడు పథకం కింద నియోజకవర్గంలోని 180 పాఠశాలలను రూ.82 కోట్లతో రూపురేఖలు మార్చామన్నారు.రూ.3 కోట్ల పిడుగురాళ్ళ అబ్దుల్ కలాం ఆటోనగర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రూ.82 కోట్ల పిడుగురాళ్ళ బైపాస్‌రోడ్డు, రూ.52 కోట్లతో జానపాడు వద్ద ఆర్ ఓ బి(బ్రిడ్జి) నిర్మాణం,రూ.19 కోట్లతో పిడుగురాళ్ళ రైల్వే స్టేషన్,రూ.11 క్టోలతో పిడగురాళ్ళ, గురజాల దూబ చెరువుల అభివృద్ధి, దాచేపల్లిలో కాటేరువాగు ఆధునీకరణ లాంటి అభివృద్ధి పనులు చేయగలిగామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ఆయన బాటలోనే పయనిస్తున్నా మన్నారు. అభివృద్దే ఆలంబనగా చేసుకుని ప్రయాణం చేస్తున్నామన్నారు.

**పదవుల పంపకంలో సామాజిక న్యాయం పాటించాం:**

నియోజవకర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలలలో ముఖ్యమంత్రి జగన్ బాట పట్టినట్లు వెళ్ళడించారు.గురజాల నియోజక రవ్గంలో 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పాలనలో జరిగిన పదవుల పంకం విషయాన్ని **మిగతా 3వ పేజీలో**

# ప్రపంచ ఆర్థిక నేరస్థుడు వై.ఎస్.జగన్..!!

**పొలిట్ బ్యూరో సభ్యులు వర్లా రామయ్య**







**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్**

ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే ప్రపంచ ఆర్థిక నేరస్థుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి... అని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆక్షేపించారు. మంగళవారం సత్తెనపల్లి పట్టణం లోని విద్యా కేంద్రంలో క్రీడల ముగింపు సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు క్రీడల నిర్వహణ కమిటీ కన్వీనర్ దరువూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వర్ల రామయ్య మాట్లాడుతూ.. విజయవాడ నగరంలో ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న జగన్, దళితులపై చేసిన దురాగతాలకు ఏం సమాధానం చెబుతారని రామయ్య ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో దళితులపై జరిగిన దాడులు, అత్యాచారాలు అక్రమ కేసులు బైనాయించటం వంటివి ఏ వర్గంపై కూడా జరగలేదని ఆయన పేర్కొన్నారు. జగన్ కు క్రీడలు అంటే తెలియదు... కోడి కత్తి అంటే చాలా ఇష్టం అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కోడి అన్నా...కోడి కత్తి అన్నా జగన్ కు చాలా ఇష్టమని సాక్షాత్తు ఆ పార్టీ నాయకులు పేర్కొనడం విశేషమన్నారు. ఎందుకంటే వాటి ద్వారానే మనం ఎన్నికల్లో విజయం సాధించామని వాళ్ళ భావనగా ఉందని ఎద్దేవా చేశారు. కోడి కత్తితో గుచ్చించుకోవడం వల్లనే మనం అధికారంలోకి వచ్చామని, అందువల్లనే జగన్‌కు **మిగతా 3వ పేజీలో**

## ఘనంగా యెనుముల మురళీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



గురజాల,మేజర్‌న్యూస్

వైఎస్సార్ సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయంలో కేక్‌ఈ కట్ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథం మాట్లాడుతూ గురజాల శ్రీ పాటి పాటమ్మ అమ్మవారి దేవాలయంలో స్మైల్ ఫౌండేషన్ స్థాపించిన దగ్గర నుండి చేసే ప్రతి కార్యక్రమానికి యెనుముల మురళీధర్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు స్మైల్ ఫౌండేషన్ కు అందించారని తెలిపారు. ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని స్థానిక శ్రీ పాటిపాటేశ్వరి అమ్మవారి దేవాలయ ప్రాంగణంలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు చీరలు పంపిణీ సంతోషదాయకమని తెలిపారు. మురళీధర్ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గురజాల నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడే జానీ పాల్గొని పేదలకు చీరలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు హుస్సేన్, బండి రవి, షేక్ అజీజ్, శరమాళ్ళ శ్రీను, లతీఫ్ బాషా, స్మైల్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ సుభాని



గురజాల,మేజర్‌న్యూస్

బిల్కిస్ భాను కేసులో సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయమని ఎంపీజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్ సుభాని పేర్కొన్నారు. మంగళవారం ఒక ప్రకటనలో అయన మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకు నేలా హత్యలు, మహిళల పట్ల అత్యాచారం చేసిన నిందితులను అధికారంలో ఉన్న బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయాడాన్ని యావత్ మానవాళి వీస్తుపోయిందని, ఈ తీర్పు బిజెపి ప్రభుత్వాలకు చెంపపట్టు అని అన్నారు. అలాగే నిందితులను ఉరిశిక్ష వేసినప్పుడే భాధితులకు పూర్తిగా న్యాయం జరుగుతుందని అన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



గురజాల, మేజర్‌న్యూస్

శ్రీ పాటి పాటమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రతి మంగళవారం వచ్చు భక్తులకు, వృద్ధులకు, అనాధలకు, యాచుకులకు, స్మైల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. పోట్ల శ్రీనివాసరావు రాజేశ్వరి దంపతుల సహాయ సహకారాలతో వారి చేతుల మీదుగా అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మైల్ ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి స్మైల్ ఫౌండేషన్ వారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా కరోనా విపత్తు లో కూడా ఎంతోమంది పేదలకు అన్నదాన కార్యక్రమాలు నిత్యవ సర సరుకులు, అందించారని, గురజాల శ్రీ పాత పాట అమ్మవారి తిరు నాళ్లకు అమ్మవారి ఫోటోలను భక్తులకు ఉచితంగా ఇవ్వడం,ప్రతి మంగ ళవారం వచ్చు భక్తుల కి వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం, ఎంతో సంతోషంగా ఉం దని, భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, తమ హాయ సహకారాలు స్మైల్ ఫౌండేషన్ కి ఎప్పుడు ఉంటా యని వారు అన్నా రు, ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుం డా కాశీ విశ్వనా థం ఉపాధ్యక్షులు బండి రవి , షేక్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి ఆర్టీసీ ప్రయాణీకుల సమస్యల పరిష్కారానికి, సలహాలు, సూచనలు అందించేందుకు ఈ నెల 10 న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటల నుంచి 12.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ప్రయాణీకుల సమస్యలు, మెరుగైన సేవలకు 9959225429 నెంబరు కు సంప్రదించాలన్నారు.

# ఇంటి వద్దకే పారదర్శకంగా పింఛన్

- పేద వర్గాలకు జీవన భరోసా కల్పిస్తున్న జగన్
- రూ.3000 ల వరకు పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి
- మండల పరిధిలో 11,083 మంది గాను రూ 3.29 కోట్ల పింఛన్ నగదు పంపిణీ



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

కులాలు, పార్టీలను చూసి గత జన్మభూమి కమిటీల్లాగా పింఛన్ మంజూరులో అక్రమాలు, అన్యాయాలు చేయకుండా..., వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ఒకటో తేదీనే పారదర్శకంగా ఇంటి వద్దనె పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఇచ్చిన మాట మేరకు రూ.3 వేలు జగనన్న అందిస్తున్నా దని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన పెంచిన, నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఎలవర్తి పాట జై బూన్ బి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ.. మండల పరిధిలో 11,083 మంది లబ్ధిదారులుగాను ప్రతి నెల రూ 3.29 కోట్ల పింఛన్ నగదు పంపిణీ చేస్తున్నామని ఆయన వివరించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా మొదటి రెండు మూడు రోజుల్లోనే 90 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. సూర్యోదయం కంటే ముందే వృద్ధులు, వికలాంగులు ఇతర లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసి వారి కి ఆర్థిక భరోసాన్ని కల్పిస్తున్నామన్నారు.నియోజవర్గ వ్యాప్తంగా గత నెలలో ముప్పాళ్ళ, నకరికల్లు ,రాజుపాలెం, సత్తెనపల్లి, మున్సిపాలిటీ పరిధిలో కలిపి మొత్తం 40137 పెన్షన్ల కు గాను రూ. 11.94 కోట్లు కాగా కొత్తవి, పెరిగిన మొత్తము తో కలిపి 40,615 మంది పించన్ లబ్ధిదారులకు గాను రూ.12.09 కోట్ల ను ప్రభుత్వం వెచ్చించ నుందన్నారు. అనంతరం పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ,మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల బాధ్యులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగా రెండవ రోజు కబడ్డీ టోర్నీ పోటీలు





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంమాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యం లో అంగరంగ వైభవంగా రెండవ రోజు కబడ్డీ టోర్నీ పోటీలు జరిగాయి. సత్తెనపల్లి నియోజక వర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో "యువతి యువ తలను" క్రీడాల పరంగా ప్రోత్సహించాలని భవిష్య త్తులో వారు క్రీడారంగంలో అగ్రస్థానంలో రాణిం చాలని ఉద్దేశంతో పట్టణంలోని " ఎన్ వి ఆర్ విద్యా కేంద్రంలో" రెండవ రోజు మొదలైన పురు షుల, మహిళా కబడ్డీ టోర్నీలో పాల్గొని వారిని కన్నా లక్ష్మీ నారాయణ అభినందించి, ప్రోత్సహించారు. తొలు త ఆయన క్రీడాకారులను పరిచయం చేసు కున్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యద ర్శి చౌ ట శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ కార్య దర్శి ఎల్లి నేడి రామస్వామి, మున్సిపల్ మాజీ వైస్- చైర్మన్ ఆతు కూరి నాగేశ్వరరావు, నాయకులు తాళ్ల వెంక టేష్ యాదవ్, బత్తుల వెంకటస్వామి, పాల్గొన్నారు.

## మాదిగలపై తప్పుడు కేసులు ఎత్తివేయాలి



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ పరిధిలోని రెంతచింతల మండల సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి నాయకులపై నమోదు చేసిన అక్రమ బైండోవర్ కేసులను తీసివేయాలి అని గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి కి డిప్యూటీ సూపరెండేట్ ఆఫ్ పోలీస్ గురజాల వారికి, రెంతచింతల మండల తహశీల్దార్ కి వినతి పత్రాలు ఇచ్చారు ,అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ పరిధిలోని అన్ని మాండలల్లో మాదిగలపై జరుగుతున్న అక్రమ కేసుల పై త్వరలో మాచర్ల నియోజకవర్గ కేంద్రమైన మాచర్ల లో మహాజన నేత మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి ఆధ్వర్యంలో మాదిగలకు అండగా సభను నిర్వహిస్తాము అని అన్నారు, అలాగే ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డిపర్తి శ్రీనివాసరావు మాదిగ ను ఇంటిలో ఉండగా నోటీస్ ఇస్తాము అని చెప్పి బైక్ పై పోలీస్ స్టేషన్ కు తీసుకొని పోయి 20గంట స్టేషన్లో ఉంచి ఎటువంటి ఆహారం ఇవ్వకుండా ఫోన్ లాక్కొని నేరస్తులను చూసినట్లు చూసిన పోలీసులు మరియు తప్పుడు FIR 2/2024ను తప్పుడు కేసు నమోదు చేసిన SI పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఖచితంగా చట్టప్రకారం పొరటాము చేస్తామని అలాగే వెంటనే తప్పుడు FIR ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజకవర్గ అధ్యక్షుడు గ్యార చిన మల్లయ్య మాదిగ,రెంటచింతల. మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ ఎర్ర వెంకయ్య మాదిగ,దుర్గి మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్ మాదిగ, వెల్దుర్తి మండల అధ్యక్షుడు తాళ్లూరి యాకోబు మాదిగ,కరంపూడి మండల అధ్యక్షుడు తాళ్లూరి జీవరత్నం మాదిగ ,రెంటచింతల టౌన్ అధ్యక్షుడు తాళ్లూరి మరియబాబు మాదిగ కర్ర ముసలెయ్య మాదిగపాల్గొన్నారు

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారంపలు మండలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షల నిమిత్తం హాజరయ్యే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేశారు. పెదకూరపాడు మండల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు సత్తెనపల్లి మండలంలోని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిమిత్తం హాజరైన గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేశారు.అనంతరం పౌష్టిక ఆహారంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రతివారం గర్భిణీ స్త్రీలకు మాగులూరి ఫౌండేషన్ ద్వారా పౌష్టికారాన్ని అందించడం ఎంతో అభినందనీయమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వైద్యాధికారులు గర్భిణీలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం



మాచర్ల, మేజర్‌న్యూస్

ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారం మరియు సలహాల కొరకు నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఫోన్ చేయవచ్చని ఆర్టీసీ డిఎం ఆర్ పిచ్చయ్య మంగళవారం తెలిపారు. మాచర్ల ఆర్టీసీ డిపో పరిధిలోని మాచర్ల పట్టణంతో పాటు మాచర్ల,వెల్దుర్తి, దుర్గి, రెంటచింతల, గురజాల మండలాల ప్రజలు తమ సలహాలను సూచనలు ఫోను ద్వారా తెలియజేయవచ్చని అన్నారు. ప్రయాణికులు వారి వారి సమస్యల ను తెలియజేసేందుకు 9959225432 నంబర్ ను సంప్రదించవచ్చున్నారు.

## పల్నాడు చరిత్ర గతిని మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పోలుస్తూ వైసిపి పాలనలో ఏ వర్గాలకు ఏ పదవులు ఇచ్చారో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలిపారు. 2014–2019 మధ్య టిడిపి ఒక్క ముస్లింకు కూడ పదవులు ఇవ్వలేదన్నారు. 2019–23 మధ్య ఆరు ముస్లిం మైనారిటీ చెందిన పదవుల ఇచ్చామన్నారు.ఎస్సీలకు టిడిపి రెండు పదవులు ఇవ్వగా, వైసిపి ఏడు పదవులు ఇచ్చారన్నారు.బీసీలకు టిడిపి ఒక పదవి ఇవ్వగా, వైసిపి 8 పదవులు ఇచ్చిందన్నారు.ఆర్యవైశ్యులకు టిడిపి ఒకటి ఇవ్వగా వైసిపి 5 పదవులు ఇచ్చిందన్నారు.వడయరాజులకు టిడిపి ఒక్క పదవి కూడా ఇవ్వలేదన్నారు వైసిపి నాలుగు పదవులు ఇచ్చిందన్నారు. యాదవులకు టిడిపి ఒక్క పదవి కూడా ఇవ్వలేదని వైసిపి మూడు పదవులుఇవ్వటం జరిగిందన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడమేకాకుండా నియోజకవర్గంను రాష్ట్రంలోనే అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గంగా మార్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే నన్నారు.2019 లో అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు.దానికి తగ్గట్టుగానే అభివృద్ధి చేయగలిగానన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా జగన్మోహనరెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేయడానికి మీ సంపూర్ణ సహకారాలు అందించి దీవించాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కోరారు.దాచేపల్లి పట్టణంలోని అన్నీ సచివాలయాల పరిధిలో ఉన్న పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైఎస్ చైర్మన్లు ఖాదర్ బాష, విజయకుమార్, 11 వార్డు కౌన్సిలర్ గురువులు, ఎంపిపి జయశ్రీ బ్రహ్మనాయుడు, జెడ్‌పిటీసి మూలగొండ్ల ప్రకాశరెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, మందపాటి రమేష్‌రెడ్డి, మండల,పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, సుబాని, మాజీ సర్పంచ్ బుర్రి విజయకుమార్ రెడ్డి, అధికారులు వాలంటీర్లు ఫిన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రపంచ ఆర్థిక నేరస్థుడు వై.ఎస్.జగన్..!!

(మొదటి పేజీ తరువాయి)

కోడి, కోడి కత్తి అన్న మహా ఇష్టమని వైసిపి నాయకులు విశ్వసిస్తారని రామయ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఇప్పటికే "మా కొద్దీ జగన్" అంటున్నారన్నారు. మంత్రి అంబటి రాంబాబుకి చురకలు అంటించారు. రాంబాబు పై ఈ నియోజకవర్గ ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఎద్దేవా చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా కన్నా లక్ష్మీనారాయణ ఎప్పుడైతే అడుగుపెట్టారో ప్రత్యర్థి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. సీఎం జగన్ తన సీటును కూడా మారిస్తే బాగుందని రాంబాబు కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో దళితులను మట్టు పెట్టించిన జగన్మోహన్ రెడ్డికి, విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే అర్హత లేదని స్పష్టం చేశారు. మరో ముఖ్యఅతిథి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... స్థానిక క్రీడలను ప్రోత్సహించటం అభినందనీయమని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రకు ఆదరణ కరువైందని ఆంజనేయులు విమర్శించారు. జగన్ ప్రభుత్వం అవినీతి సంపాదనను లెక్కల వేసుకుంటూ క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు హయాంలో క్రీడలకు ఎంతో ప్రోత్సాహం ఉండేదని, నేడు ఆ పరిస్థితి మచ్చుకైనా కనిపించడం లేదని విమర్శించారు. రానున్న మూడు మాసాలలో రాష్ట్రంలో జనసేన–టిడిపి ప్రభుత్వం ఏర్పడనుందని ఆయన జోష్యం చెప్పారు. సత్తెనపల్లి నియోజకవర్గం నుండి కన్నా లక్ష్మీనారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ టోర్నమెంట్ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు, పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

### పురుషుల విభాగంలో విజేతలు వీరే....

పురుషుల కబడ్డీ పోటీలలో నగరికల్లు సెవెన్ స్టార్ టీం ప్రథమ బహుమతిని సాధించగా, రెండవ బహుమతిని దేచవరం మోడల్ స్కూల్, మూడో బహుమతిని చేగువేరా దమ్మాలపాడు, నాలుగో బహుమతిని ప్రకాష్ యూత్ సత్తెనపల్లి గెలుచుకున్నారు. కాగా వీరికి నగదు బహుమతిగా 40,000 30,000 20,000 10,000 రూపాయలను అందజేశారు.

### మహిళా విభాగంలో విజేతలు వీరే...

మహిళా ఇన్విటేషన్ టోర్నమెంట్లో... కృష్ణ యూనివర్సిటీ ప్రథమ బహుమతిని సాధించింది. రెండవ బహుమతిని సత్తెనపల్లి–ఏ టీమ్, మూడో బహుమతిని సత్తనపల్లి– బీ టీమ్, నాలుగో బహుమతిని ఉయ్యూరు టీమ్ గెలుచుకున్నాయి. కాగా వీరికి నగదు బహుమతిగా 40,000 30,000 25,000 15,000 రూపాయలను అందజేశారు. ఈ క్రీడల్లో విజయం సాధించిన విజేతలకు వర్లా రామయ్య, జీవి ఆంజనేయులు, కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రైజ్ మనీని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్లినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవి, జిల్లా నాయకులు నాగోతు సౌరయ్య, ఆతుకూరి నాగేశ్వరరావు, తాళ్ల వెంకటేష్ యాదవ్, గన్నమనేని శ్రీనివాసరావు, ఆళ్ల సాంబయ్య, పూజల చిన్న వెంకట కోటయ్య, కంబాల వెంకటేశ్వరరావు, పుట్టి సాంబశివరావు, నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఎల్లినేడి లక్ష్మీ తులసి, తోట అంబిక, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు డాక్టర్ జాన్‌డేవిడ్

### మల్లెల రాజేష్ నాయుడు

**చిలకలూరిపేట మేజర్ న్యూస్:** ఎంతో మంది పేద ప్రజల జీవితాలలో వెలుగును నింపిన మహనీయుడు డాక్టర్ జాన్ డేవిడ్ అని చిలకలూరిపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. ఏఎంజి వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్.జాన్ డేవిడ్ వర్ధంతిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట పట్టణం లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా ఉన్న జాన్ డేవిడ్ విగ్రహానికి రాజేష్ నాయుడు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాలర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ ఏఎంజీ సంస్థను స్థాపించి లక్షలాదిమంది పేద ప్రజలకు, అనాధలకు, వృద్ధులకు, వ్యాధిగ్రస్తులకు, దివ్యాంగులకు, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు, జీవిత ఖైదీల కుటుంబాలకు, నిరాశ్రయులకు సహాయం చేయడంతో పాటు ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉన్నత స్థానాల్లో నిలిపేందుకు ఏఎంజీ సంస్థ ద్వారా జాన్ డేవిడ్



కృషి చేశారని కొనియాడారు. చిలకలూరిపేట పట్టణ ప్రజలకు దాహార్తిని తీర్చడం లో ఏఎంజీ ముఖ్య భూమిక పోషించిందని అన్నారు. జాన్ డేవిడ్ ఆశయసాధనకు ఫార్ కార్నర్స్ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ జెస్సీ ఎస్ బర్నబస్, ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ మహంతిలు కృషి చేస్తున్నారని కొనియాడారు. జాన్ డేవిడ్ ఆశయ సాధనకు తమ వంతు కృషి కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ వైఎస్సార్ సీపీ క్లస్టర్ –1, క్లస్టర్–2 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, మునిసిపల్ వైస్‌చైర్మన్‌లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, 8వ వార్డు ఇన్ ఛార్జి తాళ్ల అంజిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు గుత్తా వేమలయ్య, ఘంటా శంకర్, చిలకలూరిపేట, యడ్లపాడు ఎంపీపీలు దేవినేని శంకరరావు, పిడతల ఝాన్సీసాగర్, చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు జడ్పీటీసీలు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముక్తా వాసు, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, చల్లా విఘ్నేశ్వరరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, విజయభాస్కర రెడ్డి, మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగళరాయుడు, పోలిశెట్టి మస్తాన్‌రావు, పెదవల్లి చినబాబు, గాలి బుచ్చయ్య, కక్కెర శ్రీనివాసరావు, బండారు జయ, సాపా సైదావలి, రావికింది సాంబశివరావు, ఆముదాలపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి నరసింహరాజు, ముజాఫా, పోతుల శివ, ఆలపాటి పద్మ, రాచమంటి చింతారావు, తులం శివ, కర్నాటి సుబ్బారావు, తుర్లపాడు వేణుగోపాల్, కౌన్సిలర్‌లు తులం సుధాకర్, అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, యడ్ల ఇంధిర, యూసుఫ్ అలి, విల్సన్, దాసరి మర్దు, మీరాబి, చెమిటిగంటి పార్వతి, సాపా సైదావలి, నాగూర్ వలి, పట్టణ మహిళ అధ్యక్షురాలు యాదాల సుజాత, యడ్లపాడు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు పందుల బుల్లబ్బాయి, గణపవరం గ్రామపార్టీ అధ్యక్షులు కాట్రు రమేష్, ఉదయ్, రామిశెట్టి శివప్రసాద్, తియ్యగూర అంజిరెడ్డి, కొమిరిశెట్టి శ్రీనివాసరావు, మోషే, అంజిబాబునాయక్, దండా నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, దరియావలి (శివమణి), రంజిత్ పాల్గొన్నారు.

## పురుగు మందుల షాపులలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీ

### రూ.3.62 లక్షల విలువగల మందుల అమ్మకాలు నిలిపివేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మండల కేంద్రమైన అమరావతిలో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించి కొన్ని పురుగు మందులను సీజ్ చేశారు వివరాలు ఇలా ఉన్నాయి అమరావతిలోని శ్రీ కృష్ణ ఎంటర్ ప్రైసెస్ షాపు వారు అనుమతులు లేకుండా, రికార్డ్స్ లేకుండా పురుగు మందులు, ఎరువులు విక్రయిస్తున్నారని విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది., ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశముల మేరకు గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్సు మెంట్ ఎస్.పి. కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో మంగళవారం రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ అధికారులు దాడులు చేశారు. పల్నాడు జిల్లా అమరావతి మండల కేంద్రము లో శ్రీ కృష్ణ ఎంటర్ ప్రైసెస్ షాపులో తనిఖీలు చేయగా కొన్ని పెస్టిసైడ్, ఫర్టిలైజర్ స్టాక్‌కు ప్రిన్సిపల్ సర్టిఫికెట్, ఫామ్ లేదు, మొత్తం రూ.



3,62,458/– విలువ గలిగిన 365 లీటర్ల పెస్టిసైడ్స్, ఫెర్ట్ లైజర్ స్టాక్ అమ్మకాలను నిలుపుదల చేసినారు. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామ చంద్రయ్య స్థానిక వ్యవసాయ అధికారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా ప్రలోభాలకు లొంగితే భవిష్యత్ అంధకారమే : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో వైకాపా నాయకుల ప్రలోభాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. చిలకలూరిపేటకు కొత్తగా వచ్చిన వారు కూడా తాయిలాల పేరుతో గాలం వేస్తారని, పొరపాటున నమ్మితే నియోజకవర్గం మరో అయిదేళ్లు నష్టపోవాల్సి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఎన్నికల ముందు కూడా ఇలాగే ప్రలోభాలతో మభ్యపెట్టి నియోజకవర్గ ప్రజలతో ఓట్లు వేయించుకుని మోసం చేసి అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. ఓటమి ఖాయమైన పరిస్థితుల్లో వైకాపా నేతలు ఏం చేసైనా.. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. తాయిలాలు, డబ్బుల మాయలో పడితే ప్రజల భవిష్యత్తే అగమ్యగోచరం అవుతుందని.. జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంతకాలంగా ప్రజల్ని కాల్చుకుని తిన్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రజలపై ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొస్తుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో కులాలు పుట్టుకొచ్చి పెద్ద మనుషుల్లాగా చెలామణి అయ్యేవారు కూడా చాలా ప్రమాదకరమన్నారు ప్రత్తిపాటి. డబ్బులకు ఓట్లు అమ్ముకుంటే 5 ఏళ్లు బాధ పడాల్సి వస్తుందని అన్నారు. మంగళవారం చిలకలూరిపేట 19, 20వ వార్డుల్లో తెదేపా– జనసేన నాయకుల ఆత్మీయ సభలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్‌తో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. త్వరలో చిలకలూరిపేటలో 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, బాలకృష్ణ, లోకేశ్ సభకు హాజరవుతారని అన్నారు. చిలకలూరిపేట కూరగాయల మార్కెట్‌కు చంద్రమౌళి పేరు తొలగించి వైఎస్ఆర్ అని పెట్టారని.. తెదేపా అధికారంలోకి రాగానే శాశ్వతంగా చంద్రమౌళి పేరు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాలంటీర్లకు గౌరవ వేతనం పెంపుతో పాటు మంచి భవిష్యత్తు ఉండేలా త్వరలోనే చంద్రబాబు ప్రకటన చేస్తారని తెలిపారు. వేతనాలు పెంచాలని అనేక జిల్లాల్లో వాలంటీర్లు ఇటీవల సమ్మె కూడా చేశారన్నారు. తాను చెప్పినట్లు చేయని, తన మాట వినని వాలంటీర్లపై ప్రభుత్వం వేటు వేస్తోందని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో వాలంటీర్లు రాజీనామా చేసి తెదేపాలో చేరుతున్నారని తెలిపారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ–2024, సాధారణ ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై మంగళవారం విజయవాడలోని నోవాటెల్ హొటల్ లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎస్ఎస్ఆర్–2024, సాధారణ ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలు, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ ప్రక్రియ, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు, వారి ఫిర్యాదుల పరిష్కారం, వివిధ ఫారాల పరిష్కారం, ఇంటింటి సర్వే, అనామలీస్, ఫొటో, డెమోగ్రాఫిక్ సిమిలారిటీల పరిష్కారం, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, డిస్పాచ్, రిసీట్, ట్రైనింగ్ సెంటర్లు, ఎన్నికల సిబ్బంది, శిక్షణ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.



# సర్కారు వైద్యశాలకు మహర్ధశ

- మంత్రి అంబటి చొరవతో మారనున్న పేదల దేవాలయరూపు రేఖలు
- వైద్యశాల అభివృద్ధికి రూ . కోటి మంజూరు చేయనున్న గెయిల్ కంపెనీ
- మోకాళ్ళ మార్పిడి , ఇతర ఆధునిక ఆపరేషన్ థియేటర్ల ఏర్పాటు
- గెయిల్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రి అంబటి



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు మహార్దశ పట్టనుంది. సర్కార్ ఆసుపత్రి రూపురేఖలు మారిపోనున్నాయి. లిరాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు ప్రత్యేక చొరవ, విశేషమైన కృషితో గెయిల్ ( సహజవాయు ఉత్పత్తి ) సంస్థ సి ఎస్ ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) గ్రాంట్ రూ. కోటి లను మంజూరు చేయ నుంది. గతంతో పోల్చుకుంటే ఇప్పటికే ప్రభుత్వ వైద్యశాలను సమగ్రంగా అభివృద్ధి చేసిన మంత్రి అంబటి రాంబాబు పూర్తిస్థాయిలో లికార్పొరేట్ ధీటుగా పేదల దేవాలయానికి మరింతగా మెరుగులద్దేందుకు " ప్రైవేటు రంగ సంస్థల సామాజిక నిధులను" సమీకరిస్తున్నారు.లి దీనిలో భాగంగానే గెయిల్ కంపెనీ తో చర్చించి గ్రాంట్ సాధించారు.

**గెయిల్ సంస్థ ప్రతినిధులతో సమీక్ష**

గెయిల్ సంస్థ ప్రతినిధులు రమేష్ , ఉపేంద్ర లతో మంగళవారం ఏరియా వైద్యశాలలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రాంబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. రూ కోటి గ్రాంటును అందించేందుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేయటంతో అభివృద్ధి కమిటీతో కలిసి వైద్యశాలకు ఏమేమి అవసరతలు ఉన్నాయో అడిగి తెలుసుకుని సదరు ప్రతినిధులకు సమగ్ర నివేదికను అందించారు. దీనిలో భాగంగా మోకాలు మార్పిడికి అవసరమైన ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు, నేత్ర ,గర్భిణీ స్త్రీల ఆపరేషన్ థియేటర్ల ఆధునికీకరణ, రక్షిత మంచినీటి ప్లాంట్ ఏర్పాటు, ఎయిర్ పోర్ట్ ఛైర్స్ కొనుగోలు, వ్యాక్సిన్ లు ఇతర ఖరీదైన ఇంజక్షన్లు నిల్వచేయగల రిఫ్రిజిరేటర్ల కు, పట్టణంలోని మూడు అర్బన్ హెల్త్ క్లినిక్ల అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేశారు.

**ఆదర్శవంతంగా అభివృద్ధి**

ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ యువ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి విశేషమైన ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. నాడు -నేడు పథకాన్ని వైద్యశాలకు వర్తింపజేసి వనరులను, వసతులను కల్పించిందన్నారు. సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో గతంతో పోల్చుకుంటే సమూల మార్పులుతీసుకొచ్చా మన్నారు.గెయిల్ కంపెనీ అందిస్తున్న సామాజిక నిధులతో వైద్యశాల ను ఆదర్శ వంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. కంపెనీ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అభివృద్ధి కమిటీ సభ్యులు కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో గెయిల్ సంస్థ ప్రతినిధులను ఘనంగా సత్కరించి సన్మానించారు. వైద్యశాల తరఫున వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, సూపరిం టెండెంట్ లక్ష్మణరావు, ఆర్ ఎం ఓ శోభారాణి ,ఇతర అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు తదితరులు ఉన్నారు

## పార్టీ కార్యాలయంలో నాగపూర్ణచంద్రరావు పుట్టినరోజు వేడుకలు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

వైఎస్సార్ సీపీ నాయకులు కోట నాగపూర్ణచంద్రరావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పట్టణ క్లస్టర్-1, క్లస్టర్-2 అధ్యక్షులు పఠాన్ తలహా ఖాన్, విడదల కమలేంద్ర, కాసా రామశ్రీను, మునిసిపల్ వైస్‌ఛైర్మన్‌లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, 8వ వార్డు ఇన్ ఛార్జి తాళ్ల అంజిరెడ్డి, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు గుత్తా వేమలయ్య, ఘంటా శంకర్, చిలకలూరిపేట, యడ్లపాడు ఎంపీపీలు దేవినేని శంకరరావు, పిడతల ఝాన్సీసాగర్, చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు జడ్పీటీసీలు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముక్తా వాసు, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, కాట్రు రమేష్ పాల్గొన్నారు.

## వెంకట్ నాయక్ మృతికి మర్రి సంతాపం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

మాజీ కౌన్సిలర్ రమావతు మంగాబాయి రత్తానాయక్ కుమారుడు లక్ష్మీ వెంకట నాయక్ మంగళవారం స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకొని సుగాలికాలనీ లోని వారి స్వగృహం వద్ద ఉంచిన పార్థీవ దేహానికి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తమ సంతాపాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్యతో పాటు జైత్యా నాయక్ , రమణిబాయి, కోట్యా నాయక్ , నాగుల్ మీరా , రాంజీ నాయక్ , హరినాయక్ , శ్రీనూనాయక్ , చిన్నా, లక్ష్మా నాయక్ ,జల్లెడ గణేష్ , కళ్యాణ్, బషీర్ తదితరులున్నారు.

# దొంగలను వెంటబెట్టుకు వెళ్లి.. దొంగ ఓట్ల పై ఫిర్యాదు

- మా పార్టీలో అభ్యర్థులను మార్చుకుంటే నీకు వచ్చిన ఇబ్బంది ఏంటి బాబు ?
- చంద్రబాబు చెంచాగా వెళ్ళిన పవన్ కళ్యాణ్
- పాత్రికేయుల సమావేశంలో మంత్రి అంబటి

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

గత శాసనమండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అమ్ముడుపోయిన దొంగ.. శ్రీదేవిని వెంటబెట్టుకొని దొంగఓట్లపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసేందుకు చంద్రబాబునాయుడు వెళ్ళటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు విమర్శించారు. మంగళవారం ఈ అంశంపై ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులో ఓటుకు నోటు కేసు లో అడ్డంగా దొరికిపోయి అక్కడ నుంచి పారిపోయి వచ్చిన నువ్వా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడేదని, దొంగ ఓట్లు అంటూ వై ఎస్ ఆర్ సిపి పై ఫిర్యాదు చేసేదని విరుచుకుపడ్డారు. శాసనసభకు రాని ప్రతిపక్ష నేత అప్రజాస్వామ్యంగా ప్రవర్తిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యంపై



నమ్మకం లేని ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడని, ప్రతి ఎన్నికల్లోను డబ్బు, ప్రచారం, మానిఫ్లేట్ తోనే ఆయన నెట్టుకొస్తున్నారన్నారు. పొత్తులో ఉన్న వాళ్ళు ఎలక్షన్ కమిషన్ వద్దకు వెళ్లే పనిలేదని, జనసేనకు గుర్తింపు లేదని, చంద్రబాబు నాయుడు చెంచా లాగానే పవన్ కళ్యాణ్ వెళ్లాడని విమర్శించారు. గ్లాస్ గుర్తుపై ఎందుకు సైకిల్ గుర్తు పైనే పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ హితవు పలికారు. పచ్చ పత్రికలు అభూత కల్పనలు రాస్తున్నాయని, దుష్టపన్నాగాలు ఎన్ని పన్నినా రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లో సింగిల్గానే పోటీ చేసి, ముఖ్యమంత్రిగా జగనే మళ్లీ ఆసీనుడౌతాడని ఆశించారు. నన్ను విమర్శించే నైతిక హక్కు కన్నా లక్ష్మీనారాయణకు లేదని, ఆయన విమర్శలపై స్పందించాల్సిన పనిలేదని అంబటి స్పష్టం చేశారు.

# బీసీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్ రెడ్డి : కొమ్మాలపాటి

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ కార్యాలయంలో మంగళవారం బీసీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో నియోజక వర్గంలో జరగబోయే జయహో బీసీ కార్యక్రమాన్ని అన్ని మండలాలో జయప్రదం చేయాలని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి నాలుగున్నర సంవత్సరాలు దాటినప్పటికీ బీ.సి లకు ఒరిగిందేమిలేదు అని,బీసీ లను రాజకీయంగా, అర్థికంగా నిర్వీర్యం చేసింది జగన్ మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు.టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన బీసీల యొక్క సంక్షేమ పథకాలను రద్దు చేసి, రూ.75 వేల కోట్ల బీసీ నిధులను దారిమళ్లించిన జగన్ బీసీల ద్రోహి అని ఆయన మండిపడ్డారు.బీసీలను మరోసారి మోసం చేసేందుకు జగన్ ,వైసీపీ బీసీ మంత్రులు, నేతల సమావేశం జరిపి వారితో అబద్దపు ప్రకటనలు చేయించారని అన్నారు. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కోత కోసి సుమారు 16,800 రాజ్యాంగబద్ధ పదవులను బీసీలకు దూరం చేశారని,బీసీల అసైన్డ్ భూములు 8వేల ఎకరాలు



బలవంతంగా స్వాదీనం చేసుకున్నారన్నారు. బీసీలకు విదేశీ విద్య, పెళ్లి కానుకలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేయటం,13 బీసీ భవనాలను మరియు 1187 బీసీ కమ్యూనిటీ భవనాల ను నిలిపివేసిన ద్రోహి జగన్ మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు.అన్ని వర్గాలకూ అమలు చేసిన పథకాలే బీసీలకు అందిస్తూ వాటినే ప్రత్యేక పథకాలుగా ప్రచారం చేస్తున్నారు. నాలుగున్నర సంవత్సరాలలో రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీ సాధికారితను మంటగలిపారన్నారని ఆధరణ పథకం రద్దు చేశారని ఆయన అన్నారు.వైసిపి ప్రభుత్వం వచ్చాక 75 మంది బీసీ నేతల్ని హత్య చేశారని,2500 మంది బీసీ నేతల పై తప్పుడు కేసులు పెట్టరని,5 వేల మంది పై భౌతిక దాడులకు పాల్పడ్డారన్నారు. జీవో నెం.217తో మత్స్యకారుల వృత్తికి ఉరితాడు బిగించారన్నారు.పేరుకు మాత్రమే 56 కార్పొరేషన్లు పెట్టి వాటికి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశ పార్టీ నాయకులు అర్తిమళ్ళ రమేష్, నల్లమేకల వెంకటేశ్వర్లు,నందిగం ఆశీర్వాదం, మద్దిరాల గంగాధర్ ,గుడిపాడు బాషా, నల్లమేకల లక్ష్మి నారాయణ , గాదె సూరినారాయణ, మోదు గుల చంద్రశేఖర్, ఓర్చు ఆనంద్, బలుసుపాడు చీరం జీవి,తోక వెంకట్రావు, బత్తుల శ్రీను,వల్లాల వెంకటేశ్వరావు,దూళ్ళ సాంబశివరావు,కోరంపల్లి నరేంద్ర బాబు,శివరాత్రి పెద శ్రీను,పిల్లకతుపుల రామయ్య , ఆలా వీర బాబు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన వైయస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం చింతపల్లి గ్రామం, ఒప్పిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ విలేజ్ క్లినిక్, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం మరియు 6లక్షల రూపాయల వ్యయంతో కళ్యాణమండపంలో నూతనంగా ఫ్లోరు టైల్స్ కు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారు ప్రభుత్వ విప్, వై.యస్.అర్.సి.పి పల్నాడు జిల్లా అధ్యక్షులు , జిల్లా అభివృద్ధి మండలి ఛైర్మన్, మాచర్ల శాసనసభ్యులు.

- మేజర్‌న్యూస్ కారంపూడి



# సామాన్యుల కల సాకారం చేసేలా సీఎం జగనన్న పాలన

**దేశచరిత్రలో నిలిచిన జగనన్న పాదయాత్ర**
**వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు**
**ప్రజా సంకల్పయాత్ర ఐదేళ్లు పూర్తైన సందర్భంగా పట్టణంలో సంబరాలు**

చిలకలూరిపేట మేజర్‌న్యూస్

ప్రజల కష్టాలు, కడగండ్లు, కన్నీళ్లను తన సుధీర్ఘ పాదయాత్ర ద్వారా చూసి, జనరంజక పాలనకు శ్రీకారం చుట్టిన సంక్షేమ రథ సారధి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు అన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ముగిసి ఐదు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో మల్లెల రాజేష్‌నాయుడు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్రగా భాస్కర్‌సెంటర్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సోమేపల్లిసాంబయ్య విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ జగనన్న చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర జనం గుండెల్లో చెరగని జ్ఞాపకంగా మిగిలే ఉందని, దేశచరిత్రలోనే జగనన్న చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర మరుపురాని ఘట్టమని అభివర్ణించారు. ఎన్నడూ లేని విధంగా, ఎక్కడా జరిగని విధంగా పాలనను ప్రజలకు చేరువ చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల ద్వారా ప్రజల ముంగిటికే పాలన తెచ్చారని పేర్కొన్నారు.



వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం సామాన్యుల కలలను సాకారం చేసే విధంగా, పేదల బతుకులకు భరోసా కల్పించేలా అమలు జరుగుతున్నాయని వివరించారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కొనసాగుతున్న పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థాయిని పెంచిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్నఅని కొనియాడారు. ఐదేళ్లుగా అధికారంలో ఉంటూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మంచి పరిపాలన అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవడానికి ప్రజలు ఎంతో ఆతృత, ఆసక్తితో ఎదురు చూస్తున్నారని, మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడానికి కృతనిశ్చయంతో ఉన్నారని వెల్లడించారు. కార్యక్రమంలో చిలకలూరిపేట పట్టణ వైఎస్సార్ సీపీ క్లస్టర్ -1, క్లస్టర్-2 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, విడదల కమలేంద్ర, మునిసిపల్ వైస్‌ఛైర్మన్‌లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, 8వవార్డు ఇన్‌ఛార్జి తాళ్ల అంజిరెడ్డి, మైనార్టీ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ దరియావలి, చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు గుత్తా వేమలయ్య, ఘంటా శంకర్, చిలకలూరిపేట, యడ్లపాడు ఎంపీపీలు దేవినేని శంకరరావు, పిడతల ఝాన్సీ సాగర్, చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు జడ్పీటీసీలు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముక్తా వాసు, కొమరవల్లిపాడు సొసైటీ అధ్యక్షులు కొండవీటి ఆంజనేయులు, గణపవరం సొసైటీ అధ్యక్షులు మంగు ఏడుకొండలు, చల్లా విఘ్నేశ్వరరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, విజయభాస్కరరెడ్డి, మైనార్టీసెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, పంగులూరి వెంగళరాయుడు, పోలిశెట్టి మస్తాన్‌రావు, పెడవల్లి చినబాబు, గాలి బుచ్చయ్య, కక్కెర శ్రీనివాసరావు, బండారు జయ, సాపా సైదావలి, రావికింది సాంబశివరావు, ఆముదాలపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి నరసింహరాజు, ముజాఫా, పోతుల శివ, ఆలపాటి పద్మ, రాచమంటి చింతారావు, తులం శివ, కర్నాటి సుబ్బారావు, తుర్లపాడు వేణుగోపాల్, కౌన్సిలర్‌లు తులం సుధాకర్, అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, యడ్ల ఇంధిర, యూసుఫ్ అలి, విల్సన్, దాసరి మర్దు, మీరాబి, చెమిటిగంటి పార్వతి, సాపా సైదావలి, నాగూర్‌వలి, పట్టణ మహిళ అధ్యక్షురాలు యాదాల సుజాత, యడ్లపాడు మండల ఎస్సీసెల్ అధ్యక్షులు పందుల బుల్లబ్బాయి, గణపవరం గ్రామ పార్టీ అధ్యక్షులు కాట్రు రమేష్, ఉదయ్, రామిశెట్టి శివప్రసాద్, తియ్యగూర అంజిరెడ్డి, కొమిరిశెట్టి శ్రీనివాసరావు, మోషే, అంజిబాబునాయక్, దండా నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, దరియావలి (శివమణి), రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేబిఆర్ జూనియర్ కళాశాలలో జన్ భగీధరీ కార్యక్రమం



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:

విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణకు మద్దతుగా శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జన్ భగీధరీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జి.బుల్లయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ప్రపంచ మేధావి అంబేద్కర్ ప్రపంచంలోనే అనేక దేశాల రాజ్యాంగాలను చదివి వాటి నుండి మన దేశ రాజ్యాంగానికి ఒక రూపకల్పన చేశారని, అంబేద్కర్ మేధస్సును విద్యారంగంలో సాధించిన ప్రగతిని విద్యార్థులకు ప్రిన్సిపల్ బుల్లయ్య వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులకు శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, ఆర్‌పినాయక్, శివ నాయక్, నాగార్జునరెడ్డి, రత్నకుమారి,దుర్గాదేవి, వెంకటలక్ష్మి, నిర్మల, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, కుమార్, ప్రేమ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గరినే పుల్లారావుకు సేవా రత్న అవార్డు



దాచేపల్లి మేజర్‌న్యూస్

వాసవి సేవా సమితి నరసరావుపేటలో సిల్వర్ జూబ్లీ వేడుకలు పురస్కరించుకొని దాచేపల్లి పట్టణమునకు చెందిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు దాచేపల్లి వాసవి సేవా సమితి వ్యవస్థాపకులు అయిన గరిణే పుల్లారావుకు "సేవారత్న" అవార్డును నరసరావుపేట శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదగా అందుకున్నారు నరసరావుపేటలో జరిగినఈ కార్యక్రమములో అవార్డును ఇచ్చి గరిణే పుల్లారావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నరసరావుపేట వాసవి సేవాసమితి వ్యవస్థాపకులు చీతిరాల గురుపెద్దన్న, కన్వీనర్ ఇమ్మడిశెట్టి గోవర్ధన రావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



మాచర్ల, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ నందు ఘణంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భోగిపళ్ల కార్యక్రమం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుపుకునే పండుగలలో అతి పెద్ద సంక్రాంతి పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 29వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె



వినుకొండ మేజర్‌న్యూస్

పట్టణంలోని సురేష్ మహల్ రోడ్డులో జరుగుతున్న అంగనవాడి సమ్మె 29రోజుకు చేరింది. జై భరో కార్యక్రమం ఉండడం వలన సిఐటియు నాయకులు అందరూ జిల్లా కేంద్రాలకు వెళ్లడం జరిగింది. ఈరోజు కార్యక్రమం ప్రభుత్వంచెవులో పువ్వు పెట్టిందని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమం అనంతరం సమ్మె సభలో టిడిపి ఎక్స్ ఎంపీపీ లగడపాటి వెంకట్రావు గంగినేని ఫౌండేషన్ చైర్మన్ గంగినేని రాఘవ చౌదరి సిహెచ్ ఏడుకొండలు ఆదిలక్ష్మి కే బాలరాజు రిటైర్డ్ ఎంఈఓ జాన్ సుందర్ రావు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి చంద్రమౌళి షరీఫ్ శ్రీనివాసరావు గురు బాబు మహమ్మద్ ఖాన్ జిల్లా అంగన్వాడి కోశాధికారి ప్రసన్న లక్ష్మి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బి శ్రీదేవి జి పద్మ కృష్ణకుమారి పి ఉమ శంకరి నిర్మల నాగజ్యోతి గాయత్రి డి బీబూలు లగడపాటి వెంకటరావు మాట్లాడుతూ మీరు కనుక ఈరోజు విధులలో జాయిన్ అయితే జీవితంలో మీరు ఏమీ సాధించుకోలేరని యూనియన్ వాళ్ళు పిలుపు ఇచ్చేవరకు సమ్మె విరమించ కూడదని అని తెలిపారు.

## కోనసీమ అల్లర్ల కేసులు ఎత్తివేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు...!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

కోనసీమ అల్లర్ల కేసులు ఎత్తివేయటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు.. అని, మేము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్ తెలిపారు. కోనసీమ అల్లర్లులో పెట్టిన కేసులను ఎత్తి వేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో 54 ఇవ్వటం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. మంగళవారం సత్తెనపల్లి, 8వ వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద జీవో ప్రతుల దగ్ధం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేయడంతో పాటు అహర్నిశలు పాటుబడి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అటువంటిది ఆయన పేరును కోనసీమ జిల్లా కు పెడితే ఆ పేరు పెట్టొద్దని ఓ వర్గం వారు వ్యతిరేకిస్తూ



మారహెూమం సృష్టించి చివరకు మంత్రి ఇల్లును కూడా తగలబెట్టారని పేర్కొన్నారు. ఘటనలో పోలీసులు విచారించి బాధ్యులపై ఆరు కేసులు నమోదు చేశారన్నారు. అయితే రాజకీయ లబ్ది కోసం ముఖ్యమంత్రి ఈ జీవో ద్వారా ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసి రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి మరొకపక్క 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామని చెప్పటం ఇంత కంటే సిగ్గుచేటు, అవమానం దళిత జాతికి ఇంకొకటి ఉండదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి జీవో ను రద్దు చేయాలని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్‌రావు, నాయకులు కొరబండి ఆంథోని, వర్ల వెంకటేశ్వర్లు, జడ కమల్ కుమార్, నందిగం గురవయ్య, చిట్టిబాబు, చెన్నంశెట్టి రామకృష్ణ, బొక్క భాస్కరరావు, కొరబండి రాబర్ట్, దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జన్ భగీధరీ కార్యక్రమం

మాచర్ల, మేజర్‌న్యూస్:

19వ తేదిన విజయవాడలో జరిగే డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా, సామాజిక న్యాయ మహా శిల్పం సంతకాల సేకరణ కార్యక్రమన్ని ఎంపీడీవో సరోజినీదేవి ఎంపీపీ బూడిద మంగమ్మ తనయులు బూడిద శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, పాల్గొన్నారు



## వై.యస్.ఆర్ పింఛన్ పంపిణీ

కారంపూడి మేజర్ న్యూస్



మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం కారంపూడి గ్రామంలోనీ ఎంపీ పీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన వై.యస్.ఆర్ పింఛన్ కానుక ద్వారా కారంపూడి మండలం పరిధిలోని 7511 మంది అవ్వ తాతలకు, అక్క చెల్లెమ్మ లకు రూ.3000/- చెప్పున లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ చేసిన శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారు ప్రభుత్వ విప్, వై.యస్.ఆర్.సి.పి పల్నాడు జిల్లా అధ్యక్షులు,జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు.

## వివేకానంద స్కూల్లో సంక్రాంతి సంబరాలు

పిడుగురాళ్ల , మేజర్ న్యూస్

పిడుగురాళ్ల పట్టణంలోని వివేకానంద పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చే నిర్వహించిన ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల ప్రెసిడెంట్ గురవయ్య , సభ్యులు ,ప్రముఖ కంటి వైద్యులు అలా సాంబశివరావు పాల్గొన్నారు. గురవయ్య మాట్లాడుతూ చిన్నారులు చక్కని ప్రదర్శనలు చేశారని, కన్నులవిందుగా వున్నాయని కొనియాడారు అలాగే అలా సాంబశివరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి ఎంతగానో ఉపయోగపడే మంచి కార్యక్రమాలు రామకృష్ణ మాస్టారు నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందనీ, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలోఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు .

# రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమే బీసీల ఆకాంక్ష

చిలకలూరిపేట, మేజర్ న్యూస్




తెదేపా-జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని బీసీలందరూ కోరుకుంటున్నారని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.పట్టణంలోని ఆయన నివాసం వద్ద తెలుగుదేశం, జనసేన పార్టీల బీసీ విభాగం నాయకులతో కలిసి జయహో బీసీ కార్యక్రమానికి ఏర్పాటు చేసిన ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ వచ్చే తెదేపా, జనసేన ప్రభుత్వంలో బీసీలకు చేయబోయే కార్యక్రమాలన్నింటినీ ప్రచార రథాల ద్వారా వివరిస్తామన్నారు. జయహో బీసీ పేరుతో పల్నాడు జిల్లాలోని ఏడు శాసన సభ నియోజకవర్గాల్లో 40 రోజులపాటు 2 వాహనాల్లో ప్రచారం చేస్తామన్నారు. బీసీ సమస్యలపై అధ్యయనం చేసి, తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పరిష్కరిస్తామని ప్రచారం చేసేందుకు బీసీ నాయకులు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. బలహీనవర్గాల బలోపేతమే తెదేపా-జనసేన అజెండా అని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ నాయకత్వానికి పుట్టినిల్లు, వారి అభ్యున్నతికి అన్నివిధాలుగా తోడ్పాటునందించింది కేవలం తెలుగుదేశం పార్టీ మాత్రమే అని ప్రత్తిపాటి అన్నారు. ఇప్పుడు ఆయా వర్గాల ఆర్థిక పరిపుష్టి, విద్య, రాజకీయ అవకాశాల్లో జనసేన కూడా కలిసి పనిచేస్తోందని, అందుకే ఈ రెండు పార్టీల కూటమితోనే తమ భవిష్యత్ బాగుంటుదని బలహీనవర్గాల వారంతా బలంగా నమ్ముతున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే బీసీల జోలికి రావాలంటే భయపడేలా చేయాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఒక నిర్ణయం తీసుకొని బీసీ రక్షణ చట్టం ప్రకటించారని ప్రత్తిపాటి అన్నారు. ఇందుకు పూర్తి విరుద్ధమైన రీతిలో ప్రవరిస్తున్న వైకాపా పాలనలో నాలుగున్నరేళ్ల పాటు బీసీలను అణగదొక్కి. ఇప్పుడు బీసీ సాధికార యాత్ర పేరుతో వారిని మభ్యపెట్టాలని చూస్తున్నారని ప్రత్తిపాటి మండిపడ్డారు. ఎస్సీల గొంతునొక్కి బీసీల పీకలు కోసి మైనార్టీల పొట్ట కొట్టిందన్నారు. ఎస్సీ, బీసీలంటే ప్రేమ ఉన్న సీఎం జగన్ ఎస్సీలకున్న 27 రకాల సంక్షేమ పథకాలను ఎందుకు రద్దు చేశారో...స్థానికసంస్థల్లో బీసీలకున్న రిజర్వేషన్లను ఎందుకు తగ్గించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా తెదేపా ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జయహో బీసీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణాలు, మండలాల వారీగా బీసీల్లో ఉన్న అన్ని కులాలను చైతన్య పరచడమే లక్ష్యంగా ప్రచార రథాల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జయహో బీసీ కార్యక్రమంలో బీసీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ప్రత్తిపాటి కోరారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్, తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటికి 31 రోజు చేరుకున్న అంగన్వాడీల సమ్మె



రెంటచింతల, మేజర్‌న్యూస్

తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేస్తున్న అంగన్వాడీల సమ్మె నేటికి 30 రోజులకు చేరుకుంది. అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ గత శనివారం అంగన్వాడీ సేవలను అత్యవసర సర్వీసుల కిందకు తీసుకువస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 2ను జారీ చేసి ఎస్మా అస్త్రాన్ని ప్రయోగించినా అంగన్వాడీలు సమ్మెను కొనసాగిస్తూనే ఉన్నారు. ఎస్మా ప్రయోగంపై అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ప్రభుత్వం సమ్మె చేస్తున్న అంగన్వాడీలతో పలు దఫాలుగా చర్చలు జరిపి పలు డిమాండ్లకు అంగీకారం తెలిపింది. అయితే అన్ని డిమాండ్లు పరిష్కారం అయ్యేదాకా సమ్మె విరమించబోమని అంగన్వాడీలు అంటున్నారు. ముఖ్యంగా జీతాల పెంపు, గ్రాట్యుటీ పై పట్టుబడుతూ అంగన్వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. 2013 జాతీయ ఆహార భద్రత చట్టంలోని సెక్షన్ 39 కింద అంగన్వాడీలు అత్యవసర సర్వీసులోకి వస్తారని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించి అంగన్వాడీలు విధుల్లో చేరకుంటే వారిని డిస్మిస్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. ఎస్మా చట్ట ప్రకారం సమ్మె చేసిన వారిని విచారించే అవకాశం, సమ్మె చేసినవారికి ఆరు నెలలు జైలు శిక్ష, సహకరించిన వారికి ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. అంగన్వాడీల సమ్మెతో గర్భిణీలు,బాలింతలు,చిన్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్న నేపథ్యంలో ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించినా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెను కొనసాగిస్తూ విధులకు హాజరు కాకపోవడంతో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని వేచి చూడాల్సి ఉంది. మండల పరిధిలోని 39 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు నియోజకవర్గ కేంద్రం మాచర్లకు తరలి వెళ్లి సమ్మె కొనసాగిస్తున్నారు. డిమాండ్లు పరిష్కరించమంటే అంగన్వాడి పోరాటంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, నోటీసులిచ్చినా, బెదిరించినా వెనక్కి తగ్గబోమని ప్రభుత్వ స్పందన బట్టే సమ్మెపై నిర్ణయం ఉంటుందని అంగన్వాడీలు స్పష్టం చేస్తున్నారు. కక్ష సాధింపులు మాని ఇచ్చిన హామీలు అమలు చేసి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# జన( జాన్) దేవుడికి(డేవిడ్) జోహార్లు అర్పించిన చిలకలూరిపేట కాంగ్రెస్

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్







ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఎక్కడో ఉన్నత విద్యనభ్యసించి దేవుని సేవ కొరకు వచ్చి చిలకలూరిపేట ప్రాంత అభివృద్ధి కోసం అహరహం శ్రమించిన జన దేవుడు డాక్టర్ జాన్ డేవిడ్ అని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి గోవిందు శంకర్ శ్రీనివాస్ అన్నారు. చిలకలూరిపేటలో ఒక స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి ఆ సంస్థ ద్వారా చిలకలూరిపేట ప్రాంతం తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన మహనీయుడు డాక్టర్ జాన్ డేవిడ్ అని కొనియాడారు. చిలకలూరిపేట ప్రాంతంలో కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం ఫార్ కార్నర్స్ అనే సంస్థను స్థాపించి సమాజంలోని అణగారిన వర్గాల వారికి దోపిడీకి గురై జీవన మార్గం తెలియని వారి కోసం, ఏ. ఎమ్. జి ఇండియా ఇంటర్నేషనల్, అనే సేవా సంస్థను, పేద విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం కోసం వేద వంటి స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి విద్యా వైద్య పరమైన అనిర్వచనీయ సేవలందించిన ఆదర్శ సేవా మూర్తి డాక్టర్ జాన్ డేవిడ్ అని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ అన్నారు డాక్టర్ జాన్ డేవిడ్ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చిలకలూరిపేట పట్టణ ప్రజల దాహార్తి తీర్చిన అపర భగీరథుడు జాన్ డేవిడ్ అని రాధాకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ నస్రుద్దీన్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మద్దుమాల ప్రసన్నాంజనేయులు ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా పార్టీ నాయకులు మర్రి భాస్కరరావు మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు మంగళగిరి శ్రీనివాసరావు మైనారిటీ సెల్ నాయకులు షేక్ ఇమామ్ అప్పాపురం వలి అచ్చి వీరాంజనేయులు జి.గోపి, దావల మరియదాసు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

**స్థానిక ఏఎంజి ప్రాంగణంలో**

స్థానిక ఏఎంజి ప్రాంగణంలో మంగళవారం ఆ సంస్థ వ్యవస్థాపకులు డా. యస్. జాన్ డేవిడ్ 19వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన పలువురు పాస్టర్లు పాల్గొని నివాళులు అర్పించారు. జాన్ డేవిడ్ తో తమ కున్న అనిబంధాన్ని పంచుకున్నారు..ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ డా.అరుణ్ కుమార్ కె. మహంతి మాట్లాడుతూ నీతి మంతుని జ్ఞాపకం చేసుకోవడం మనందరికీ ఆశీర్వాదం అన్నారు. జాన్ డేవిడ్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డా.జెస్సి ఎస్ బర్నబాస్ తో పాటు పాస్టర్ ప్రసన్న బాబు తదితరులున్నారు.

**వేద సంస్థల ఆధ్వర్యంలో....**

ఏ ఎం జి , ఫార్ కార్నర్స్, వేద సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ డేవిడ్ కు మంగళవారం ఘనంగా నివాళు లర్పించారు. ఆయన 19వ వర్ధంతి పురస్కరించుకొని ఫౌండర్స్ డే నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయా సంస్థల అధినేతలు, సిబ్బంది, తదితరులు ఉదయం డాక్టర్ జాన్ డేవిడ్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. అనంతరం ఏఎంజీ సంస్థ ప్రాంగణంలో జరిగిన సభలో ఏ ఎం జి సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి మాట్లాడుతూ ఏఎంజీ సంస్థ ద్వారా డాక్టర్ జాన్ డేవిడ్ పేద వర్గాలకు ఎనలేని సేవలు అందించారన్నారు . విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళటంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు . ప్రతి ఒక్కరూ ఆయన చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఫార్ కార్నర్స్ డైరెక్టర్ జెస్సియస్ బర్నా బాస్ మాట్లాడుతూ డాక్టర్ జాన్ డేవిడ్ దేవుడు చూపిన మార్గంలో నడవటం వల్లనే సేవా కార్యక్రమాలు కొనసాగిం చారని అన్నారు. కాగా పట్టణంలోని రిజిస్టర్ ఆఫీస్ వద్ద ఉన్న డాక్టర్ జాన్ డేవిడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ కెజియా మహంతి, డాక్టర్ జాన్ సులక్షన్ , ఎడ్విన్ ఫ్రాన్సిస్ పాల్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు .



# జాతీయం
## రౌండప్ 2023

- ఉత్తరాఖండ్‌లోని ఆద్యాత్మిక కేంద్రం జోషీమఠ్‌లో భూమి కుంగిపోవటంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.
- భారతదేశంలో మొదటి పూర్తి డిజిటల్ బ్యాంకింగ్ రాష్ట్రంగా కేరళ నిలిచింది.
- ప్రపంచంలోనే మొదటి తాళపత్ర గ్రంథాల మ్యూజియంకేరళలోని తిరువనంతపురంలో ప్రారంభించారు.
- చెల్లింపుల మోసాలు ఫిర్యాదులపై సమోదుకు ఆర్‌బిఐ 'దక్ష్'ను రూపొందించింది.
- మొదటి యాంటీ సబ్ మెరైన్ వార్‌ఫేర్ 'అర్నాలా'ను చెన్నైలో ఆవిష్కరించారు.
- 74వ గణతంత్ర వేడుకలకు ఈజిప్ట అధ్యక్షుడు అబ్దుల్ ఫతే అల్ సిసి ముఖ్య అతిధిగా విచ్చేసారు.
- లడక్‌లోని యామాత్సో సరస్సు తొలి బయోడైవర్సిటీ వారసత్వ ప్రదేశంగా ప్రకటింపబడింది.
- దేశీయ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్స్ భారోస్ ( భారత ఓఎస్)ను ఐఐటి మద్రాసు రూపొందించింది.
- 18 ఏళ్లకే భారత్‌లో కమర్షియల్ పైలట్ లైసెన్స్ పొందిన అతి పిన్న వయస్కురాలిగా సాక్షి కొచ్చర్ రికార్డు సృష్టించింది. అంతకు ముందు 19 ఏళ్ల వయసులో మహిళా పైలట్ మైత్రీ పటేల్ సాధించిన రికార్డును సాక్షి తిరగరాసింది. సాక్షి, మైత్రీ ఇద్దరూ కెప్టెన్ ఏడీ మాణెక్ వద్దే శిక్షణ పొందడం విశేషం.
- దేశం లోని ఐదు రాష్ట్రాల్లో కొత్తగా పది అణు రియాక్టర్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కర్ణాటక, హర్యానా, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లో వీటిని ఏర్పాటు చేస్తారు. కర్ణాటకలోని కైగా, మధ్యప్రదేశ్‌లోని చుట్కా, ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ అణు విద్యుత్ ప్లాంట్‌లలో రెండు చొప్పున అణు రియాక్టర్లు, రాజస్థాన్‌లోని మహిబన్‌స్వారా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో నాలుగు అణు రియాక్టర్లు ఏర్పాటు చేస్తారు.
- పునర్వినియోగ రాకెట్ రీయూజబుల్ లాంచ్ వెహికిల్ అటానమస్ ల్యాండింగ్ మిషన్ (ఆర్‌ఎల్ వీఎల్‌ఈఎక్స్) పరీక్ష విజయవంతంగా పూర్తిచేసినట్టు ఇస్రో ప్రకటించింది. కర్ణాటకలోని చిత్రదుర్గ్‌లోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్) నుంచి చినూక్ హెలికాప్టర్ ద్వారా ఆర్‌ఎల్‌వీని సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టగా, టెస్టు రేంజ్‌లోని రన్‌వేపై అది సురక్షితంగా దిగింది.
- ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా (ప్రపంచం లో తొమ్మిదవ స్థానం) ముఖేష్ అంబానీ అగ్రస్థానం దక్కించుకున్నాడు.
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని రాంలీలా మైదానంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ నిర్వహించారు.
- ప్రాజెక్ట్ టైగర్ 50 ఏళ్ల ప్రస్థానంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ బండిపూర్ టైగర్ రిజర్వ్ సందర్శించారు.
- షెడ్యూల్ టైమ్‌లో లోక్‌సభలో 34 శాతం, రాజ్య సభలో 24 శాతం మాత్రమే కార్యకలా పాలు సాగాయి. మేధోసంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చ్ వివరాల ప్రకారం.. లోక్‌సభ మొత్తం 133.6 గంటలు పని చేయాల్సి ఉండగా, 45 గంటలు మాత్రమే పని చేసింది. రాజ్యసభ 130 గంటలకు 31 గంటలే పని చేసింది.
- 1823లో మొదలైన అస్సాం టీ 200 ఏళ్లు పూర్తి చేసుకోబోతుంది. అస్సాంలో ప్రతీ ఏడాది 700 మిలియన్ టీ ఉత్పత్తి అవుతోంది. ప్రపంచంలోనే తేయాకు ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉంది.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈశాన్య రాష్ట్రం అస్సాం పర్యటనలో తేజ్ పూర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో సుఖోయ్-30 యుద్ధ విమానంలో ప్రయాణించారు.
- ఈశాన్య రాష్ట్రం అస్సాం సంప్రదాయ నృత్యమైన బిహూ డ్యాన్స్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకుంది. ఒకే వేదికపై 11,304 మంది కళాకారులు, నృత్యకారులు బిహూ నృత్యాన్ని ప్రదర్శించి చరిత్ర సృష్టించారు.
- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి జాతీయ హోదా కల్పిస్తూ ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. ఎన్సీపీ, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐకి ఇప్పటి వరకు కొనసాగిన జాతీయ పార్టీ హోదాను తొలగించింది. ఈసీ తాజా నిర్ణయం తర్వాత ప్రస్తుతం దేశంలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, బీఎస్పీ, ఎన్పీపీ, ఆప్ జాతీయ పార్టీలుగా ఉన్నాయి.
- సూరత్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించడంతో వయనాడ్ ఎంపీగా రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడింది.
- జనాభాలో చైనాను భారత్ అధిగమించింది. 142.86 కోట్ల జనాభాతో ప్రపంచంలోనే తొలి స్థానంలో నిలిచింది. ప్రపంచంలోని దాదాపు 200 దేశాల్లో 804.5 కోట్ల మంది నివసిస్తున్నట్టు ఐక్యరాజ్యసమితికి చెందిన యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ తెలిపింది. 142.86 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానంలో ఉన్నట్టు వెల్లడించింది. భారత్ కంటే దాదాపు 29 లక్షల తక్కువ జనాభాతో చైనా (142.57 కోట్లు) రెండో స్థానంలో ఉంది. ఈ మేరకు జనాభా అంచనాలకు సంబంధించి 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్టు-2023' పేరిట ఓ నివేదికను విడుదల చేసింది. గడిచిన ఏడాదిలో భారత్ జనాభాలో 1.56 శాతం








పెరుగుదల నమోదైనట్టు లెక్కగట్టింది. భారత్‌లోని మొత్తం జనాభాలో 68 శాతం 15-64 ఏళ్ల మధ్యవారేనని నివేదిక తెలిపింది. 15-24 మధ్య వయస్కులైన యువత జనాభా 21.5 కోట్లని వెల్లడించింది. సంతానోత్పత్తి రేటు సగటున 2గా లెక్కగట్టింది. ప్రజల సగటు ఆయుర్దాయం పురుషులకు 71 ఏళ్లుగా, మహిళలకు 74 ఏళ్లుగా తెలిపింది.

- పీఎస్ఎల్వీ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరి కోట నుంచి నింగిలోకి దూసుకెళ్లిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ55 సింగపూర్‌కు చెందిన రెండు ఉపగ్రహాలను అనుకున్న కక్ష్యలోకి ప్రవేశపెట్టింది.
- బాలిస్టిక్ క్షిపణి ఇంటర్‌సెప్టార్ టెస్ట్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. తొలిసారి సముద్ర ప్రాంతంలో నౌకపై ఈ పరీక్షను చేపట్టింది.
- లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలంటూ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టిన రెజ్లర్లకు పలువురు ప్రముఖులు మద్దతు ప్రకటించారు.
- పంజాబ్ మాజీ సీఎం ప్రకాశ్‌సింగ్ బాదల్(95) మొహాలీలో కన్ను మూశారు.
- ఢిల్లీ మేయర్‌గా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కి చెందిన షెల్లీ ఒబెరాయ్ ఎన్నికయ్యారు
- ఆజ్‌తక్ న్యూస్ చానల్ దేశంలోనే మొదటిసారిగా ఏఐ టెక్నాలజీతో పనిచేసే యాంకర్ (సనా)ను ప్రవేశపెట్టింది.
- ఈశాన్య రాష్ట్రం మణిపూర్ హింసాత్మకంగా మారింది. మైటిస్ వర్గానికి గిరిజన హోదా ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ గిరిజన గ్రూపులు చేస్తున్న ఆందోళన వల్ల 8 జిల్లాలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ హింసాత్మక ఘటనలపై బాక్సర్ , రాజ్య సభ మాజీ సభ్యురాలు మేరీ కోమ్ 'నా రాష్ట్రం మణిపూర్ మండిపోతోంది. దయచేసి సాయం చేయండి' అంటూ ట్విట్టర్ ద్వారా కేంద్రాన్ని కోరారు
- వరుసగా ఏడు నెలలుగా భారత్‌కు అత్యధికంగా ముడి చమురు ఎగుమతి చేస్తున్న దేశంగా రష్యా నిలిచింది. భారత్ దిగుమతి చేసుకుంటున్న మొత్తం చమురులో మూడింత ఒక వంతు రష్యా నుంచే వస్తున్నది.
- జ్ఞానవాపి మసీదులో బయటపడ్డ శివలింగం ఆకారంలోని నిర్మాణం ఏ కాలం నాటిదో నిర్ధారించేందుకు శాస్త్రీయ సర్వే నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది.
- భారత నావికాదళం ఫ్రంట్‌లైన్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ మోర్ముగావ్ నుంచి బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. దీన్ని భారత నావికా దళంలోని వార్‌షిప్ డిజైన్ బ్యూరోలో డిజైన్ రూపొందించగా.. మజగావ్ డాక్ షిప్‌లో తయారు చేశారు. గోవాలోని మార్ముగావ్ నౌకాశ్రయం పేరును ఈ మిస్సైల్ డిస్ట్రాయర్‌కు పెట్టారు.
- కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. 224 అసెంబ్లీ స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో 136 స్థానాల్లో గెలుపొందింది.
- కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య చేత కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణ స్వీకారం చేయించారు.
- బెంగాల్‌లో ఒకేసారి 36 వేల మంది ప్రైమరీ టీచర్ల ఉద్యోగాలను కోల్‌కతా హైకోర్టు రద్దు చేసింది. అపాయింట్‌మెంట్ ప్రక్రియలో సరైన విధానాలను పాటించలేదని కోర్టు చెప్పింది. ప్రైమరీ టీచర్ల రిక్రూట్మెంట్‌లో జరిగిన అవినీతి బెంగాల్ చరిత్రలోనే అతిపెద్దదిగా పేర్కొంటున్నారు.
- మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లలో నిందితుడిగా కాంగ్రెస్ నేత జగదీశ్ టైట్లర్‌పై సీబీఐ శనివారం ఢిల్లీ రౌస్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది.
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా రూ. 2000 నోట్లను ఉపసంహరించుకోనున్నట్లు ప్రకటించింది. 2016 లో రూ.500, రూ.1000 నోట్ల రద్దు తర్వాత ఆర్బీఐ రూ. 2 వేల నోట్లు తీసుకొచ్చింది.
- దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు, కొలీజియం వ్యవస్థపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజుపై వేటు పడింది. న్యాయశాఖ బాధ్యతల నుంచి ఆయన్ను తప్పించి, కేంద్ర భూవిజ్ఞాన శాఖకు మార్చారు.
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నూతన చైర్మన్‌గా మనోజ్ సోనీ బాధ్యతలు స్వీకరించారు.
- అసోంలో 'లేడీ సింగం'గా పేరొందిన మహిళా ఎస్సై జున్ మోనీ రభా రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.
- మణిపూర్‌లో కుకీ తెగ ప్రజలు అధికంగా ఉన్న జిల్లాల్లో ప్రత్యేక పరిపాలన వ్యవస్థ ఏర్పాటు చేయడం కుదరదని ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ స్పష్టం చేశారు.
- సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) నూతన డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్‌ను కేంద్రం ఎంపిక చేసింది. ప్రస్తుతం ఈయన కర్ణాటక డీజీపీగా ఉన్నారు.
- ప్రధాని మోదీ అధ్యక్షతన ఢిల్లీ ప్రగతిమైదాన్‌లో నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. వికాసభారత్ @ 2047 అన్న థీమ్‌తో ఈసారి నీతిఆయోగ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 2047 నాటికి భారత్ ను పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా సాధి కారత, మౌలిక సదుపాయాల కల్పన వంటి పలు అంశాలపై చర్చించారు. దీంతోపాటు జీ20 సర్వసభ్య సమావేశం, నిర్వహణ ఆర్థిక వృద్ధి, తదితర అంశాలపై ప్రధాని ప్రస్తావించారు.
- దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి 11 మంది సీఎంలు గైర్హాజరు అయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలపై కక్షసాధింపు చర్యలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీల సీఎంలు సమావేశానికి దూరంగా ఉన్నారు.
- త్రిపుర రాష్ట్ర టూరిజం అంబాసిడర్‌గా భారత క్రికెట్ టీం మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీని నియమించారు.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో తమిళనాడు జీఎస్‌డీపీ రూ.24.8 లక్షల కోట్లు, కర్ణాటక జీఎస్‌డీపీ రూ.22.4 లక్షల కోట్లు, తెలంగాణ జీఎస్‌డీపీ రూ.13.3 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డీపీ రూ.13.2 లక్షల కోట్లు, కేరళ జీఎస్‌డీపీ రూ.10 లక్షల కోట్లు ఉన్నది. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా 30 శాతం ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం. తలసరి ఆదాయంతో దక్షిణాది రాష్ట్రాల్లో రూ.2,65,623తో కర్ణాటక రెండో స్థానంలో , తమిళనాడు రూ.2,41,131, కేరళ రూ.2,30,601 తలసరి ఆదాయంతో మూడు, నాలుగో స్థానంలో ఉన్నాయి. ఈ దక్షిణాది రాష్ట్రాలన్నీ జాతీయ సగటు రూ.1,50,007 కంటే ఎకువ తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నాయి.
- మహారాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ్ ముఖ్ అభియాన్ స్కీమ్‌లో భాగంగా సచిన్‌ను స్మైల్ అంబాసిడర్‌గా నియమించారు. దంత ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ దేశవ్యాప్తంగా స్వచ్ఛ ముఖ్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టింది.
- ఒడిశాలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి జరిపిన మధ్య-శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని-1 పరీక్ష విజయవంతమైంది.
- ఆడ పిల్లల జననాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 'మిషన్ శక్తి' కింద 'ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన (పీఎంవీవై)' పథకాన్ని రూపొందించింది. ఈ పథకం కింద రెండోసారి గర్భం దాల్చినప్పుడు ఆడపిల్ల పుడితే వారికి రూ.6000 ఆర్థిక సాయంగా అందుతుంది. 2022 ఏప్రిల్ నుంచే ఈ పథకాన్ని వర్తింపజేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది.
- ప్రపంచంలోని 100 అత్యధిక కాలుష్య నగరాల్లో 65 నగరాలు భారత్‌లోనే ఉన్నట్టు స్విట్జర్లాండ్‌కు చెందిన ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూఎయిర్ ప్రకటించింది. ప్రపంచ వాయు నాణ్యత నివేదక 2022లో ప్రపంచంలోనే నాలుగో అత్యంత కలుషిత నగరంగా, రెండో అత్యంత కలుషిత రాజధానిగా ఢిల్లీ ఉన్నది. ప్రపంచంలోని 20 అత్యంత కాలుష్య ప్రాంతాల్లో మహారాష్ట్రలోని భీవండి 3వ స్థానం, 4వ స్థానంలో ఢిల్లీ, 6వ స్థానంలో దర్భంగ, 7వ స్థానంలో అసోపూర్ ఉన్నాయి.
- దేశంలో తొలితరం మహిళా ఇంగ్లిష్ న్యూస్ యాంకర్లలో ఒకరైన గీతాంజలి అయ్యర్ కన్నుమూశారు.



గురజాల నియోజకవర్గంలో పిడుగురాళ్ల - బ్రహ్మణ పల్లి మెడికల్ కాలేజ్ వద్ద ఈనెల 14వ తారీఖున జరగబోయే ఎన్ఆర్ఐ ఆత్మీయ సమ్మేళనం ప్రోగ్రామ్ కి సంబంధించి సభస్థలి ఏర్పాట్లను పరిశీలించిన మన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు.
- గురజాల, మేజర్‌న్యూస్



# జగన్ ప్రజాసంకల్పం.. చారిత్రాత్మకం

**ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న ప్రజాసంకల్పయాత్ర ఈ మూడు నెలలే కీలకము సమిష్టి కృషితో ముందుకు సాగుదాం: పిలుపునిచ్చిన మంత్రి అంబటి**



సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : సుదీర్ఘ "ప్రజా సంకల్ప పాదయాత్ర" రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మకమని, పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ జగన్మోహన్ రెడ్డి అమలు చేశాదని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్ర 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణ వైయస్సార్ సిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఇదు పులపాయల వైఎస్ ఘాట్ వద్ద నుండి ప్రారంభమై ఇచ్ఛాపురం వరకు 341 రోజులపాటు సాగి 3648 కిలోమీటర్లు పూర్తచేసుకోవటం జరిగిందన్నారు. 2019 జనవరి 10వ తేదీన ముగిసిన ఈ పాద యాత్రలో జగన్ ప్రత్యక్షంగా ప్రజల కష్టాలు చవిచూసి, వాటి పరిష్కారం కోసమే నవరత్నాలను ప్రవేశపెట్టాడని వివరించారు. పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని తెలిపారు. పాదయాత్ర సాక్షిగా అధి కారంలోకి వచ్చామని వైయస్సార్సీపి అంచెలంచెలుగా ఎదిగి, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల ఆదరణ నేటికీ మెరు గుపడిందన్నారు. రానున్న మూడు నెలలే అత్యంత కీలకమని జగన్ స్ఫూర్తితో సమిష్టి కృషిగా పని చేద్దామన్నారు. పార్టీని విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాదయాత్ర 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యకర్తలు, నాయకులు ఏర్పాటు చేసిన కేకును మంత్రి అంబటి కట్ చేయించి నాయకులకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమములో మున్సిపల్, నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం వచ్చిన వెంటనే న్యాయబద్ధమైన సమస్యలు తీరుస్తాం



ఈపూరు మేజర్‌న్యూస్
ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల న్యాయబద్ధమైన డిమాండ్లను తీరుస్తామని తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బొల్లాపల్లి, ఈపూరు మండలాల అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు చేస్తున్న సమ్మెకు మంగళవారం జీవి ఆంజనేయులు సందర్శించి వారికి మద్దతు తెలిపారు. అనంతరం జీవి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అంగ న్వాడీలను మోసం చేశాడన్నారు. అంగన్వాడీలను ఎస్మా ప్రయో గించి భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎవరు భయపడ వద్దన్నారు. తమ సమస్యలు చెప్పుకునేందుకు అంగనవాడీ లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇంటి వద్దకు వెళ్తే మహిళలని కూడా చూడకుండా తమ కార్యకర్తలతో దౌర్జన్యానికి పాలు పడడం తో పాటు, సిఐటియు నాయకులపై దుర్భాషలాడటం చాలా బాధా కరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీల న్యాయ బద్ధమైన డిమాండ్లు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.నెల రోజులుగా సమ్మెలో పాల్గొని పేద అంగన్వాడీలకు ఇంటిలో బియ్యం సరుకులు కొనుక్కునేందుకు జీవి నగదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, ఈపూరు సొసైటీ మాజీ అధ్యక్షులు అబ్బూరి శ్రీనివాసరావు, అయినాల కోటేశ్వరరావు, కాటం కోటేశ్వరరావు, బొల్లా బాబు, బెల్లంకొండ సైదులు, మాజీ జెడ్పిటిసి కన్నయ్య, నెల్లూరు శివరామయ్య, శాంతారావు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జాని**



దాచేపల్లి, మేజర్ న్యూస్:
కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయాలని చూస్తుందని ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ పిలుపునిచ్చారు. దాచేపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 1966 లో""విశాఖ ఉక్కుఆంధ్రుల హక్కు"అనే నినాదంతో ఊపిరి పోసుకున్న ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం రాష్ట్రం దద్దరిల్లేలా నాలుగేళ్ల పాటు సాగి, భారతదేశపు ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసుకుందన్నారు. పరిశ్రమ కోసం విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, జగిత్యాల ప్రాంతాలకు చెందిన సుమారు 35 మంది ఈ ఉద్యమంలో సమయంలో ప్రాణాలు కోల్పోయా రన్నారు. ఉద్యమము తీవ్ర రూపం దాల్చడంతో చివరికి 1970 ఏప్రిల్ 17వ తారీకు అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రకటన చేశారు. 1978లో కేంద్రంలో అధికారంలో ఉన్న జనతా ప్రభుత్వం తొలి విడతగా 1000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. దేశంలోనే ప్రతిష్ఠాత్మమైన ఈ ప్లాంట్ నిర్మాణం కోసం 64 గ్రామాలను ఖాళీ చేసి 17,000 మంది నిర్వాసితులు, 22 వేల ఎకరాల భూములను త్యాగం చేశారన్నారు. అమరుల త్యాగాల నుంచి ఉద్భవించిన విశాఖ ఉక్కు పరిశ్రమ ఇప్పుడు 32 వేల మంది ఉద్యోగులు, రాత్రింబవళ్లు చేస్తున్న శ్రమ ఫలితంగా సుమారు 20 వేల కోట్ల టర్నవర్ను సాధిస్తుందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరీకరణ చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కి బ్రాండ్ అంబాసిడర్గా ఉన్న"విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని"కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు, ఉద్యోగస్తులు, వారి కుటుంబాలు పూర్తిగా రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. దీన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయమై రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు ఆధ్వర్యంలో పార్టీ అగ్ర నేతైన రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామన్నారు.అతి త్వరలో విశాఖ ప్రాంతంలో రాహుల్ గాంధీ బహిరంగ సభను ఏర్పాటు చేసి విశాఖకు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ అడ్డుకుంటామన్నారు.కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వపరంగా, అన్ని విధాల ఆదుకొని, విశాఖ ప్రాంత ప్రజలకు, కార్మికులకు, ఉద్యోగస్తులకు, వారి కుటుంబాలకి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి, కార్మిక కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ తెలియజేశారు. "విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ"ఉత్తరాంధ్ర కు శాపంగా మారే ప్రమాదం ఉందని, ఈ ప్రాంతపు ఆర్థిక అభివృద్ధి, తలసరి ఆదాయాలు , విశాఖ ఉక్కు ప్రైవేటీకరణతో మరింత దిగజారుతాయని, ఉపాధి అవకాశాలు పూర్తిగా తగ్గిపోయి, ప్రజలు వలస ప్రాంతాలకు పోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలని దశలవారీగా ప్రైవేటీకరించాలని సంకల్పించిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఆదిశగా ఒక్కో అడుగు ముందుకేసుకుంటూ ముందుకు సాగిపోతుందని దీంట్లో భాగంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ ను నూరు శాతం యిక్కరించాలని 20 21 జనవరి 21న నిర్ణయం తీసుకుంది.. ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్కి ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీరని అన్యాయం, చేయాలని చూస్తుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, దీనిని పూర్తిగా అడ్డుకోవాల్సిన ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి సహకరిస్తూ, ఆంధ్రప్రదేశ్ కి, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేయాలని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విశాఖ ఉక్కు అండగా ఉంటుందని, దీనికోసం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారి నాయకత్వంలో పూర్తిగా అండగా, ఉండి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ను అడ్డుకుంటుందని తెలియజేస్తున్నాం.

## ఉరుసు మహోత్సవానికి మల్లెల రాజేష్ నాయుడుని ఆహ్వానించిన దర్గా మత పెద్దలు

చిలకలూరిపేట మేజర్‌న్యూస్
బాపట్ల జిల్లా చీరాల మండలంలోని జాండ్రపేటలో ఉన్న దర్గా షరీఫ్ 48వ ఉరుసు మహోత్సవ ఆహ్వాన పత్రికను కడపలోని శ్రీదాదాఅమీన్‌పీర్ దర్గా భక్తబృందం మంగళవారం ఉదయం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజ కవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడుకి అందజేశారు. కడప అమీన్ పీర్ దర్గా వారి ఆధ్వ ర్యంలో సోమవారం నుంచి ఉత్సవాలు ప్రారంభమ య్యాయి. మంగళవారం రాత్రి ఉరుసు మహోత్స వం జరగనున్నది. ఈరోజు రాత్రి అఖండ దీపారాధన, రాత్రి 9 గంటలకు మహాత్ముల పేరిట బయాన్ జరగనున్నది. బుధవారం ఉదయం తెహలీల్ ఫాతెహా జరగనున్నది. మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దరియావలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాణి విద్యానికేతన్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో గల వాణివిద్యానికేతన్ లో సంక్రాంతి సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు, ఉపాధ్యాయినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేసి కోలాటాన్ని ప్రదర్శించారు. చిన్నారి విద్యార్థులకు హెడ్మాస్టర్ కెవి రమణ డైరెక్టర్ అంజనీ కుమారి భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అంజనీ కుమారి, కెవి రమణ మాట్లాడుతూ తెలుగువారి సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడేలా ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలను తమ పాఠశాలలో నిర్వహిస్తూ విద్యా ర్థులకు తెలుగు సాంప్రదాయాన్ని తెలియజేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.